
JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । మంగళవారం 19-08-2025
Medchal - Malkajgiri । Tuesday 19-08-2025
jayabherinews
సంపుటి : 02 । సంచిక : 86 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 86 । Pages : 8 । ₹: 5

ఈ ఫొటోల్లో అమ్మడు గ్లామర్ డోస్ కాస్త పెంచేసింది. అయితే కొంతమంది ఈ ముద్దుగుమ్మ పై నెగిటివ్ కామెంట్స్ చేశారు. తన పై నెగిటివ్ కామెంట్స్ చేసిన వారికి అన్షు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. ఇద్దరు పిల్లల తల్లివి.. కాస్త పద్ధతిగా ఉండొచ్చుగా.. 20ఏళ్ల అమ్మాయివి అనుకుంటున్నావా.? సర్జరీ చేసుకోకముందే బాగుండేదానివి, ఇప్పుడు సన్నగా అయ్యావు. ఎందుకంటే ఈ కామెంట్స్ చూస్తేనే మీరు ఎలాంటివారో అర్థమవుతుంది. ఇక నేను ఎలాంటి సర్జరీ చేయించుకోలేదు. కనీసం లిప్స్ పీలర్ కూడా చేయించుకోలేదు. కానీ నాకే ఇబ్బందిగా అనిపించి స్లిమ్‌గా అయ్యా.. నేను ఇప్పుడు బాగానే ఉన్నా.. . మీకు సంతోషాన్ని కలిగించే పని మాత్రమే చేయండి.. అంటూ సోషల్ మీడియాలో రాసుకొచ్చింది అన్షు .



# ముంబైలో కుండపోత



**జయభేరి, ముంబై, ఆగస్టు 18 :**

ఆర్థిక రాజధాని ముంబైని సోమవారం భారీ వర్షాలు ముంచెత్తాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన కుండపోత వానలతో నగర జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. వర్షాల ప్రభావం విమాన రాకపోకలపై తీవ్రంగా పడింది. ప్రతికూల వాతావరణం, వెలుతురు సరిగా లేకపోవడంతో ముంబై విమానాశ్రయంలో దిగాల్సిన తొమ్మిది విమానాలు ల్యాండింగ్‌ను రద్దు చేసుకుని గాల్లోనే చక్కర్లు కొట్టాయి (గోఅరౌండ్). మరో విమానాన్ని అధికారులు వేరే నగరానికి మళ్లించారు.ఈ పరిణామాల నేపథ్యంలో ఇండిగో, ఆకాశ ఎయిర్ వంటి విమానయాన సంస్థలు ప్రయాణికులకు కీలక సూచనలు జారీ చేశాయి. రోడ్లపై నీరు నిలిచిపోవడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో విమానాశ్రయానికి చేరుకోవడానికి అదనపు సమయం కేటాయించుకోవాలని కోరాయి. ప్రయాణానికి ముందు తమ విమాన స్టేటస్‌ను ఆన్‌లైన్‌లో సరిచూసుకోవాలని కూడా సూచించాయి.వర్షాల కారణంగా నగరంలోని అనేక ప్రధాన రహదారులు నీటమునిగాయి. వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, అంధేరి సబ్‌వే, లోఖండ్‌వాలా కాంప్లెక్స్ వంటి ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో వాహనాల రాకపోకలు నెమ్మదించి, భారీగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. అటు హార్బర్ లైన్‌లో లోకల్ రైళ్లు కూడా 15 నుంచి 20 నిమిషాల ఆలస్యంగా నడిచాయి.భారీ వర్షాల దృష్ట్యా బృహన్ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ముందుజాగ్రత్త చర్యగా నగరంలోని పాఠశాలలు, కళాశాలలకు సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి హాఫ్ డే సెలవు ప్రకటించింది. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముంబై, థానే ప్రాంతాలకు ఆగస్టు 19 వరకు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. కొన్నిచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. గడిచిన 24 గంటల్లో దహిసార్‌లో 188 మి.మీ., శాంతాక్రూజ్‌లో 85 మి.మీ. చొప్పున వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.




# బీసీలంతా కాంగ్రెస్‌కు అండగా ఉండాలి

**బహుజనులు సమాజంలో ఎదగాలన్నా, నిలదొక్కుకోవాలన్నా చదువు ఒక్కటే మార్గమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. బహుజనులు ఉన్నత చదువులు చదవాలన్న లక్ష్యంతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పిల్లల కోసం రాష్ట్ర వ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.**

**జయభేరి, హైదరాబాద్ :**

రవీంద్రభారతిలో శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375 వ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ఆ మహనీయునికి పుష్పాంజలి ఘటించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుతో పాటు మంత్రులు, సలహాదారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని, అందుకే గుండెకాయ లాంటి సచివాలయం ఎదురుగా ట్యాంక్‌బండ్ పైన ఏర్పాటు చేస్తున్నాం. సర్దార్ పాపన్న గౌడ్ నిర్మించిన ఖిలాషాపూర్ కోటను చారిత్రక క్షేత్రంగా, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నాం.
వందేళ్లుగా ఎదురుచూస్తున్న బడుగు, బలహీన వర్గాలకు ఇచ్చిన మాట ప్రకారం, ఏ రాష్ట్రంలో జరగని కుల గణనను తెలంగాణలో పూర్తి చేసి బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని సంకల్పించాం. నూటికి నూరు శాతం చిత్తశుద్ధితో పకడ్బందీగా జనాభాను లెక్కించి సమగ్ర సమాచారం సేకరించాం. తొండి వాదనలతో ప్రభుత్వం తీసిన లెక్కలను వక్రీకరిస్తే మళ్లీ రాబోవు వందేళ్ల వరకు బహుజనులకు న్యాయం జరగదు. క్షుణ్ణంగా ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకుని అత్యంత పకడ్బందీగా సమాచారాన్ని సేకరించి క్రోడీకరించాం. ఆ వివరాల ఆధారంగానే బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం, విద్య ఉద్యోగావకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మంత్రిమండలి తీర్మానించి శాసనసభలో సమగ్ర చర్చ చేసి ఆమోదించిన రెండు బిల్లులను గవర్నర్ కి పంపించాం. అలాగే స్థానిక సంస్థల్లో మొత్తం రిజర్వేషన్లు 50 శాతం దాటడానికి వీలులేకుండా గత ప్రభుత్వం

...మిగతాది 2 లో

# భారీగా పెరిగిన విదేశీ మారక నిల్వలు



**జయభేరి, ముంబై ఆగస్టు 18:**

దేశ, విదేశీ మారక ద్రవ్య నిల్వల గురించి శుభవార్త వచ్చింది. ఆగస్టు 8తో ముగిసిన వారంలో, మన విదేశీ మారక ద్రవ్య నిల్వలు $4.74 బిలియన్లకు పైగా పెరిగాయి. ఈ వారం, FCA, బంగారు నిల్వలలో గణనీయమైన పెరుగుదల నమోదు చేసుకుంది. ఆగస్టు 1తో ముగిసిన వారంలో, మన విదేశీ మారక ద్రవ్య నిల్వలలో $9.3 బిలియన్ల భారీ తగ్గుదల ఉంది.శుక్రవారం(ఆగస్టు 15) నాడు భారత రిజర్వ్ బ్యాంక్ విడుదల చేసిన డేటా ప్రకారం, ఆగస్టు 8, 2025 తో ముగిసిన వారంలో భారతదేశ విదేశీ మారక నిల్వలు $4.747 బిలియన్లు పెరిగాయి. ఒక వారం ముందు, ఇది $9.322 బిలియన్లు తగ్గింది. ఇప్పుడు దాని నిల్వలు $693.618 బిలియన్లకు పెరిగాయి. సెప్టెంబర్ 27, 2024తో ముగిసిన వారంలో, దాని విదేశీ మారక నిల్వలు రికార్డు స్థాయిలో $704.885 బిలియన్ల వద్ద ఉండటం గమనించదగ్గ విషయం.రిజర్వ్ బ్యాంక్ విడుదల చేసిన వారపు డేటా ప్రకారం, వారంలో భారతదేశ విదేశీ కరెన్సీ ఆస్తులు పెరిగాయి. ఆగస్టు 8, 2025తో ముగిసిన వారంలో, భారతదేశ విదేశీ కరెన్సీ ఆస్తులు (FCA) $2.372 బిలియన్లు పెరిగాయి. అంతకుముందు, ఇది $7.319 బిలియన్లు తగ్గింది. ఇప్పుడు దాని FCA నిల్వలు $583.979 బిలియన్లకు పెరిగాయి. విదేశీ కరెన్సీ ఆస్తులు లేదా విదేశీ కరెన్సీ ఆస్తులు (FCA) దేశం మొత్తం విదేశీ మారక నిల్వలలో

...మిగతాది 2 లో

# ఢిల్లీలో బిజిబిజీగా లోకేష్

- పలువురు కేంద్ర మంత్రులతో భేటీ



**జయభేరి, న్యూఢిల్లీ, ఆగస్టు 18:**

ఆంధ్రప్రదేశ్ యువతను అంతర్జాతీయ స్థాయిలో తయారుచేసేందుకు అవసరమైన శిక్షణా, మౌలిక సదుపాయాల కల్పన కోసం కేంద్రం మద్దతు ఇవ్వాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ను కోరారు. విశాఖపట్నంలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, డాటా సిటీ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల ఏర్పాటు ద్వారా సాఫ్ట్ స్కిల్స్ శిక్షణను విస్తరించాలని, వీటి ద్వారా రాష్ట్రం భవిష్యత్తులో టెక్నాలజీ హబ్‌గా మారే అవకాశముందని మంత్రి వివరించారు.వలస కార్మికుల కోసం ప్రత్యేక చర్యలు, స్కిల్ అభివృద్ధిలో సహకారం కావాలి, ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు వెళ్లే కార్మికుల భద్రత, గౌరవం, సంక్షేమం కోసం ప్రవాస భారతీయ బీమా యోజన వంటి పథకాలను విస్తరించాలని కోరారు. ఫిర్యాదుల పరిష్కారానికి

...మిగతాది 2 లో

# తెలంగాణ నుంచి పారిపోతున్న పరిశ్రమలు




- రేవంత్ రెడ్డి చేతకాని పాలనతో గుజరాత్ కు తరలిన రూ.2,800 కోట్ల 'కేన్స్' (kaynes )పెట్టుబడి
- ప్రత్యక్షంగా 2 వేల మంది తెలంగాణ యువత ఉద్యోగాలకు గండి కొట్టిన రేవంత్ సర్కార్
- బూడిదలో పోసిన పన్నీరు గా పదేళ్ల బీఆర్ఎస్ శ్రమ
- ఢిల్లీ కి ఏటీఎంలా రాష్ట్రాన్ని వాడుకోవడమే కాంగ్రెస్ ఏకైక అజెండా



# రామాంతాపూర్ ఘటన

- బాధితులకు అండగా ఉంటామన్న ప్రభుత్వం

**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 18:**

నగరంలోని రామాంతాపూర్‌లో కృష్ణ జన్మాష్టమి ముగింపు వేడుకల్లో కరెంట్ షాక్ కొట్టి చనిపోయిన బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతుల సంఖ్య ఆరుకు చేరుకుంది. రథానికి కరెంట్ తీగలు తగిలి విద్యుత్ షాక్‌తో చనిపోయిన వారి ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. రామాంతాపూర్ ఘటనలో మృతుల కుటుంబాలను మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. సోమవారం మధ్యాహ్నం గాంధీ ఆసుపత్రికి వెళ్లిన శ్రీధర్ బాబు మృతుల కుటుంబసభ్యులను పరామర్శించారు. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారి కుటుంబాలకు అండగా ఉంటుందని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తామని

...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## బీసీలంతా కాంగ్రెస్ కు అండగా ఉండాలి

చేసిన పంచాయతీ రాజ్ చట్టం అడ్డంకిగా మారడంతో ఆ గరిష్ట పరిమితిని తొలగిస్తూ ఆర్డినెన్స్ జారీ చేశాం. ఆ మూడింటినీ గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. వాటిని ఆమోదించాల్సిన అవసరం ఉంది. గడిచిన అయిదు నెలలుగా పెండింగ్‌లో పెట్టారు. వాటిని ఆమోదించాలని కేంద్రంపై ఒత్తిడి చేయడానికి యావత్ మంత్రిమండలి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజా సంఘాల ప్రతినిధులందరం ఢిల్లీలో ఆందోళన చేశాం. కుల గణన లెక్కల్లో ఎక్కడా ఒక్క తప్పు లేదు. ప్రతి 150 ఇండ్లకు ఒక ఎన్యుమరేటర్ చొప్పున 95 వేల మంది ఎన్యుమరేటర్లు 60 రోజుల పాటు ఇంటింటికీ తిరిగి సమాచారాన్ని సేకరించారు. ఆ సమాచారాన్ని సంపూర్ణంగా కంప్యూటర్ లో క్రోడీకరించాం.
దేశంలో మత ప్రాతిపదికన రిజర్వేషన్లకు చట్టంలోనే తావు లేదు. తెలంగాణ పంపించిన రెండు బిల్లులు, ఆర్డినెన్స్‌లో అందుకు సంబంధించి ఒక ముక్కలేదు. వెనుకబాటు తనం ఆధారంగానే రిజర్వేషన్లు కల్పించాం. సమస్యలన్నీ ఒక్కొక్కటిగా అధిగమిస్తూ ముందుకు పోవాలి. ప్రస్తుత పరిస్థితుల్లో బహుజనులు చదువుకోవడం ద్వారానే తలరాత మార్చుకోగలరు. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కావాలంటే అందరూ చదువుకోవాలి. అప్పుడే రాష్ట్రం అభివృద్ధి జరిగి ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకుంటుంది.. అని ఉద్ఘాటించారు.

## ఢిల్లీలో బిజిబిజీగా లోకేష్

రాష్ట్రంలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఓవర్సీస్ ట్రైనింగ్, మైగ్రేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఫాస్ట్ ట్రాక్ అనుమతులు, నిధుల మంజూరుపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరముందని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్కిల్ కాన్క్లేవ్ కార్యక్రమాల్లో కేంద్రం భాగస్వామ్యాన్ని కల్పించినందుకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలకు కేంద్రం నిరంతర సహకారం అందించాలని కోరారు. తాజా సింగపూర్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని రాష్ట్ర బృందం వివిధ రంగాల్లో అభివృద్ధి కోసం సింగపూర్ ప్రభుత్వంతో జరిగిన చర్చల వివరాలను జైశంకర్‌కు వివరించిన లోకేష్, కేంద్రం పూర్తి మద్దతు కావాలని తెలిపారు. అక్కడి ప్రజల తలసరి ఆదాయం $70,000 కాగా, ప్రవాసాంధ్రుల ఆదాయం $1,26,000గా ఉందని పేర్కొన్నారు. అంతర్జాతీయ భాగస్వామ్యాలపై దృష్టి పెడుతూనే యూరప్, ఆస్ట్రేలియా, జపాన్, కొరియా, తైవాన్ వంటి దేశాలతో మైగ్రేషన్ అండ్ మొబిలిటీ పార్ట్‌నర్ షిప్ అరేంజ్‌మెంట్స్ (MMPA) ఏర్పాటు చేయడంలో కేంద్రం చేపట్టిన చర్యలను లోకేష్ ప్రశంసించారుభారత్‌ను ప్రపంచ నైపుణ్య రాజధానిగా తీర్చిదిద్దే లక్ష్యానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి మద్దతు అందిస్తుందని స్పష్టం చేశారు.
రష్యా, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి స్కిల్ డెవలప్‌మెంట్, అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యంతో పాటు జాయింట్ ట్రైనింగ్ & అసెస్‌మెంట్, ట్విన్నింగ్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ కోసం పనిచేస్తున్నామని తెలిపారు. త్వరలో నైపుణ్య పోర్టల్ ప్రారంభించనున్నామని, ఇది ఉద్యోగార్థులు, పారిశ్రామిక సంస్థల మధ్య వేదికగా పనిచేస్తుందని వివరించారు.విదేశీ ఉద్యోగ అవకాశాలను పెంచడానికి, పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం రప్పించేందుకు కేంద్రం నుండి డాటా షేరింగ్ సహకారం అందించాలని నారా లోకేష్ కేంద్ర మంత్రిని కోరారు.

## రామాంతాపూర్ ఘటన

హామీ ఇచ్చారు.రామంతాపూర్ ప్రాంతంలో జరిగిన విద్యుత్ షాక్ ఘటనపై రాష్ట్ర విద్యుత్ శాఖ సీఎండీ ముషారఫ్ స్పందించారు. సోమవారం ఉదయం ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. సీఎండీ ముషారఫ్ స్థానికులతో మాట్లాడి, ప్రమాదం జరిగిన తీరుపై వివరాలు సేకరించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన ఆయన, అక్కడి పరిస్థితులు చూసి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్థానికులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. "ఇది పూర్తిగా అధికారుల నిర్లక్ష్యమే. చాలా రోజులుగా విద్యుత్ వైర్లు అస్తవ్యస్తంగా, ఎలక్ట్రిక్ పోల్స్ హఠాత్తుగా పడిపోతున్నాయని ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదులు చేశాం. కానీ ఎవరూ పట్టించుకోలేదు.
ఆ నిర్లక్ష్యమే ఇవాళ అయిదుగురు ప్రాణాలను బలితీసుకుంది," అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామంతపూర్ వాసులు సీఎండీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటివి జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. ఇప్పటికైనా విద్యుత్ శాఖ మేలుకోవాలి," అంటూ బాధితులు, స్థానికులు వాపోయారు. వీటితో పాటు ఆయా ప్రాంతాల్లో ఉండే ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు, ఎలక్ట్రిక్ స్టాండ్లు, పలుచనైన పోల్‌లు వంటి సమస్యలను సీఎండీకి చూపించారు. ఈ ప్రమాదం రాష్ట్రంలో విద్యుత్ శాఖ నిర్వహణపై తీవ్ర చర్చకు దారితీసింది.

**రథం లాగుతుంటే తగిలిన విద్యుత్ తీగలు**

హైదరాబాద్‌లోని రామంతాపూర్ ఏరియా గోకులనగర్‌లో ఆదివారం అర్ధరాత్రి తీవ్ర విషాదం చోటుచేసుకుంది. శ్రీకృష్ణాష్టమి వేడుకలు ముగింపు సందర్భంగా నిర్వహించిన రథయాత్రలో అపశృతి చోటుచేసుకుంది. ఊరేగింపు చేస్తున్న రథం విద్యుత్ తీగలకు తాకడంతో ఒక్కసారిగా కరెంట్ షాక్ వచ్చింది. ఈ ఘటనలో ఐదుగురు భక్తులు కృష్ణయాదవ్ (21), రాజేంద్రరెడ్డి (45), సురేశ్ యాదవ్ (34), రుద్రవికాస్ (39), శ్రీకాంత్‌రెడ్డి (35) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గణేష్ అనే వ్యక్తి చనిపోవడంతో షార్ట్ సర్క్యూట్ తో మృతిచెందిన వారి సంఖ్య ఆరుకు చేరింది.

## తెలంగాణ నుంచి పారిపోతున్న పరిశ్రమలు

కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనం, నిర్లక్ష్యపు పాలనా విధానాలతోనే తెలంగాణకు రావాల్సిన భారీ పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో శ్రమించి రాష్ట్రానికి తీసుకొచ్చిన రూ.2,800 కోట్ల పెట్టుబడి, 2 వేల ఉద్యోగాల సామర్థ్యం గల 'కేన్స్' (kaynes) టెక్నాలజీ' సెమీకండక్టర్ల పరిశ్రమ కాంగ్రెస్ సర్కార్ అసమర్థత కారణంగా గుజరాత్‌కు తరలిపోవడం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వరుసగా పరిశ్రమలు తరలిపోతున్నా ఇప్పటివరకు రేవంత్ రెడ్డి కనీసం స్పందించడం లేదన్నారు.
గతంలో తమ ప్రభుత్వం ఎంతో శ్రమించి కర్ణాటకకు వెళ్లాల్సిన కేన్స్ పరిశ్రమను తెలంగాణకు రప్పించిందన్న కేటీఆర్, వారు కోరిన వెంటనే పది రోజుల్లోనే కొంగరకలాన్‌లో ఫాక్స్‌కాన్ పక్కనే భూములు కేటాయించామని తెలిపారు. తమ పారదర్శక పాలన, చిత్తశుద్ధి తో తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన ఆ సంస్థ, నేడు కాంగ్రెస్ అవినీతి, అసమర్థ పాలన కారణంగానే రాష్ట్రం విడిచి వెళ్లిపోయిందని కేటీఆర్ విమర్శించారు.

## భారీగా పెరిగిన విదేశీ మారక నిల్వలు

ముఖ్య భాగంగా ఉన్నాయని గమనించాలి. డాలర్ల రూపంలో విదేశీ కరెన్సీ ఆస్తులలో యూరో, పౌండ్, యెన్ వంటి USయేతర కరెన్సీలలో హెచ్చుతగ్గుల ప్రభావాలు కూడా ఉన్నాయి. రూపాయి విలువ భారీగా తగ్గకుండా నిరోధించడానికి, డాలర్ల అమ్మకంతో సహా ద్రవ్యతను నిర్వహించడం ద్వారా ఆర్‌బిఐ తరచుగా జోక్యం చేసుకుంటుంది. రూపాయి బలంగా ఉన్నప్పుడు ఆర్‌బిఐ వ్యూహాత్మకంగా డాలర్లను కొనుగోలు చేస్తుంది. బలహీనపడినప్పుడు విక్రయిస్తుంది.గత వారంలో మన బంగారు నిల్వలు కూడా పెరిగాయి. రిజర్వ్ బ్యాంక్ ప్రకారం, ఆగస్టు 8న మన బంగారు నిల్వలు $2.162 బిలియన్లు పెరిగాయి. దీనికి వారం ముందు, $1.706 బిలియన్ల తగ్గుదల కనిపించింది. దీంతో, మన బంగారు నిల్వలు ఇప్పుడు 86.160 బిలియన్ డాలర్లకు చేరుకుంది. రిజర్వ్ బ్యాంక్ డేటా ప్రకారం, గత వారంలో భారతదేశ స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (SDR) కూడా పెరిగింది. SDR $169 మిలియన్లు పెరిగింది. ఇప్పుడు అది $18.741 బిలియన్లకు పెరిగింది. దీనికి వారం ముందు, ఇది $237 మిలియన్లు తగ్గింది. ఈ వారం, అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) వద్ద ఉంచిన భారతదేశ రిజర్వ్ కరెన్సీ కూడా $45 మిలియన్లు పెరిగింది. ఇప్పుడు అది $4.739 బిలియన్లకు పెరిగింది.

# సిండికేట్ బిజినెస్.. దో నెంబర్ దందా..
# గో బ్యాక్ మార్వాడి కల్చర్..

- తెలంగాణ ఓట్లు కావాలా..?
- మార్వాడి నోట్లు కావాలా!?
- సూటిగా రాజకీయ పార్టీలను సంధించిన మీడియా సమావేశం.
- సోమాజిగూడ ప్రెస్ క్లబ్ వేదికగా మేధావుల విశ్లేషణ, బైర్లు కమ్మే సంచలన విషయాలు బట్టబయలు...
- 50 ఏళ్ల క్రితం పాన్ బ్రోకర్స్ బిజినెస్ పేరుతో తెలంగాణలో చొరబాటు...
- భాగ్యనగరం లో పలు బజార్లు వారి పేరు మీదనే...
- గుజరాతి గల్లి, బేగంబజార్, రాణిగంజ్ జనరల్ బజార్, ఇలా ఒకటా రెండా తెలంగాణ నిండా ఎక్కడ చూసినా వారి పెత్తనమే..
- బట్టల దుకాణం దగ్గర నుంచి స్వీట్ షాపుల వరకు...
- గోల్డ్ బిజినెస్ నుంచి తెలంగాణ భూతల్లిని చెరబట్టిన వైనం...
- మాభూమి మాకే కావాలన్నా నినాదం అటకెక్కిందా..!?
- ఉత్తరాది జనాలకి వర్తించదా..?
- స్థానికులకు ఏం దక్కుతుంది...?
- ప్రశ్నిస్తే చంపేస్తామంటూ మార్వాడి పెద్దల బెదిరింపులు....!?




జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ ప్రజలు 2000 సంపాదిస్తే 1000 రూపాయలు తాగడానికే ఖర్చు పెడతారు.. ఇది నేను అంటున్న మాట కాదు సాక్షాత్ గుజరాతి మార్వాడి వ్యాపారదారులు మనకిచ్చిన పద్మశ్రీ అవార్డు లాంటిది.. అమ్మో అంటే పద్మశ్రీ అవార్డును అవమానించినట్టే... ఇలా చెప్పడానికి చాలా బాధపడుతున్నాను.. మన ఆత్మ గౌరవం మీద దెబ్బ కొట్టడమే కాకుండా మన సంస్కృతి సాంప్రదాయాల పైన మన పండుగలు పర్వదినాల పైన మన కులం పై మన జాతిపై మన మతంపై పూర్తిగా పెత్తందారి వ్యవస్థను ఏర్పాటు చేసుకొని పెట్టుబడిదారీ గా మారిపోతున్న గుజరాతి మార్వాడీలను వీరి అరాచకాలను ఎవరు ఆపాలి? ఎవరు ప్రపంచానికి తెలియజేయాలి? తెలంగాణ ప్రజల్లోనే కొందరు ఇది భారతదేశం భారత దేశ రాజ్యాంగ ప్రకారంగా ఎవ్వరైనా ఎక్కడైనా బ్రతుకొచ్చు వ్యాపారం చేసుకోవచ్చు అనే నీతి వాక్యాలు వల్లిస్తున్న కుహనాశక్తులకి సూటిగా నాది ఒకటే ప్రశ్న... రాజ్యాంగం సాక్షిగా ఎక్కడైనా బతుకు వచ్చు. ఎక్కడైనా వ్యాపారం చేసుకోవచ్చు. ఎవ్వరు దీనికి అతిథులు కాదు. కానీ అదే రాజ్యాంగంలోని సెక్షన్ 14 ఆర్టికల్ ప్రకారంగా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకోవచ్చు అనే ఆ వరుసలోనే స్థానికుల హక్కులను కాలరాస్తే ఊరుకునేది లేదు అన్న అర్థం వారికి వర్తించదా? అంటే బలవంతుడికి బలం అతని శక్తి అయితే బలహీనుడికి రాజ్యాంగం కల్పించిన హక్కే ఆయుధంగా మారుతుంది. బలవంతుడైన బలహీనుడైన రాజ్యాంగం నీడన సమానంగా బ్రతకాల్సిందే! ఈ చిన్న విషయం తెలియని కొందరు తెలంగాణ వాళ్లే తామేదో గొప్పగా చదువుకున్నామంటూ సోషల్ మీడియాలో బూతు మాటలు మాట్లాడుతూ తానేదో భారత పౌరుడిగా వత్తాసు పలుకుతున్న అని సంకలు గుద్దుకుంటున్నారు కొంతమంది సోషల్ మీడియాలో చిల్లర మాటలు మాట్లాడే స్వభావంగాల యువకులు...

**నిజానికి 50 ఏళ్ల క్రితం పలుచగా జైలు సమాజం పాన్ బ్రోకర్ బిజినెస్ లో వ్యాపారం చేసుకుందామంటూ తెలంగాణలో అడుగు పెట్టారు. అలా పలచగా ఉన్న వారి జనం ఒక్కొక్కరిగా 50 లక్షల జనాభాకు తెలంగాణలో పాగావేశారు. సరే జీవించే హక్కు భారత పౌరుడిగా ఎవరికైనా ఉంటుంది. కానీ మన ఇంటి మధ్యలోనే ఉంటూ చిన్న దుకాణం పెట్టుకున్న ఆ మార్వాడి గుజరాతి వ్యాపారస్తుడు మన ఉంటున్న ఇంటిని బేరం పెట్టి డబ్బు ఎక్కువగా ఇస్తానంటూ ఆశ చూపి మనల్ని మన లేమితనాన్ని అదును చూసి మన జీవితంపై దెబ్బ కొడతాడు. ఎలాంటి స్వార్థపూరితమైన ఆలోచనలేని తెలంగాణ సమాజం అవసరాలకు పిల్లల చదువులకు పెళ్లిళ్లకు ఏదైతేనే ఉన్న ఇంటిని అమ్ముకొక తప్పదు అన్న ఆ సందర్భంలో మార్వాడి వాడి కన్ను మన ఇంటి మీదనే పడుతుంది.. అలా ఒక్కో ఇల్లు ఒక్కొక్క ఇల్లు కొనుక్కుంటూ తన కమ్యూనిటీని ఆ ఏరియాలో బలపరుచుకుంటాడు.**

**ఒక వ్యాపారంతో అడుగుపెట్టిన గుజరాతి మార్వాడి గప్చుప్ బండి దగ్గర నుంచి స్వీటు దుకాణాల నుండి మొదలుపెట్టుకొని హార్డ్వేర్ షాపులు వజ్రాలు నగర షాపులు బట్టల షాపులు పండ్ల దుకాణాలు ఒకటేమిటి ఇలా చెప్పకుంటూ పోతే తెలంగాణలో వ్యాపారస్తులుగా ఉన్న వైశ్యులు బంగారం దుకాణంలో పనిచేస్తూ జీవితమే అంకితం చేసిన హౌసలీ కులవృత్తులు, బట్టల బిజినెస్ చేసుకునే పద్మశాలి సోదరులు ఇలా అందరూ పూర్తిగా వ్యాపారాన్ని వదిలిపెట్టి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అంటే దానికి ప్రధాన కారణం గుజరాతి రాజస్థాన్ మార్వాడి వ్యాపారస్తుల కుటిల పన్నాగాలకే కాదా.. ఇక వజ్రాల వ్యాపారం బంగారం వ్యాపారం ఇవాళ పూర్తిగా తెలంగాణ రాష్ట్రంలో బయటి వ్యక్తుల సొంతంగా మారిపోయింది.**



కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు, రచయిత, సామాజిక ఉద్యమకారులు

**ఇక తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ భూమి తక్కువగా దొరికితే అక్కడ మార్వాడీలు ధన బలంతో వేలకు వేల ఎకరాలు తమ పేరు మీద కొనుక్కొని భూతల్లిని చెరబట్టడం లేదా? 1995 ఐదులో సూర్యాపేట జిల్లాలో మారోజు వీరన్న మా భూములు మాకే కావాలని ఆ రోజు కేసు ఎందుకు వేశాడు అని ఆలోచించుకున్న తెలంగాణ సమాజానికి ఇవ్వాలా మార్వాడి భూ దండాలు అడ్డుకునే ఎందుకని మారోజు వీరన్న ముందుగానే పసిగట్టాడు.. అంటే తెలంగాణలో మార్వాడి వ్యవస్థ వస్తుందని పసిగట్టాడేమో..**

**ఏకంగా గుజరాతి రాజస్థాన్ యూనియన్ ఫ్రంట్ అనే ఒక సంస్థను కూడా ఏర్పాటు చేసుకొని అక్కడి నుంచి వాళ్ళ కార్యక్రమాలు చేస్తున్నట్టు సమాచారం. తెలంగాణ రాష్ట్రంలో నిజాం పరిపాలన తెలంగాణను బానిసలుగా చిత్రీకరిస్తే ఆనాటి నుండి ఈరోజు వరకు మన హక్కులను కాపాడేందుకు ఎన్ని పోరాటాలు ఎన్ని ఉద్యమాలు చేయాల్సి వచ్చిందో తెలంగాణ ప్రజలకే తెలియాలి.**

**ఉద్యమాలను చేసిన ఘనత పెట్టుబడిదారీ వ్యవస్థ నుంచి భూ పెత్తందారి దోపిడీ వ్యవస్థ అంతమయ్యే వరకు తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది తమ ప్రాణాలకు తెగించి పోరాడారు. అలాంటి నీ తెలంగాణ ప్రజలను కించపరుస్తూ మార్వాడి పెద్దలు తెలంగాణ వాళ్లు తాగుబోతులు అన్న బిరుదులు అందిస్తే తెలంగాణ ప్రజలు సిగ్గులేకుండా అంగీకరిస్తూ ఇది ప్రజాస్వామ్యం భారతదేశం అందరూ బతకచ్చు అనే నీతి వాక్యాలు వర్ధిస్తున్న శునకాలు... తెలంగాణలో మార్వాడి నోట్లు కావాలా తెలంగాణ ఓట్లు కావాల్నో తెలంగాణలో చలామణిలో ఉన్న రాజకీయ పార్టీలు సిగ్గు తెచ్చుకొని ఆలోచించాలి. జైను గుజరాతి దోభి ఇలాంటి ఎన్నో తెగలవారు మార్వాడి రాజస్థాన్ ఉత్తరాది నుంచి వలస వచ్చిన వారిదే ఇక్కడ పెత్తనం కావాలా తెలంగాణ ప్రజలు ఎవ్వరికి వారే ప్రశ్న వేసుకొని ఉద్యమంలో కోబ్యాక్ మార్వాడి కల్చర్ మార్వాడి వ్యవస్థను తెలంగాణ రాష్ట్రంలో నుంచి ధరిమికొట్టడానికి ఉద్యమంలో తమ వంతు పాత్రగా ఉపయోగపడర వారే నిర్ణయించుకోవాలి?**

గుజరాతి మార్వాడి వ్యవస్థ ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో వాళ్ళ ఉనికిని చాటుకునేలా ధన మదబలంతో పెట్రేగిపోతున్న తెలంగాణ ప్రజలు ఎందుకు వారికి ఇంకా వత్తాసు పలుకుతున్నారో అర్థం కావడం లేదు. ఇది తెలంగాణ ఉద్యమం మాదిరిగా చేయకూడదు అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్న, ఆత్మ గౌరవం కోసం 60 ఏళ్లు కొట్లాడిన తెలంగాణ ఇవ్వాళ అదే అస్తిత్వం మీద దెబ్బ కొడుతూ నీచ జాతి అని సంబోధించిన మౌనంగా ఎందుకు ఊరుకోవాలి? నరనరాన మార్వాడి వాళ్లకి హింస వాదమే వారి ఆలోచన విధానం వారి వ్యాపార విధానం ఇక్కడ ఆర్థిక వనరులను కొల్లగొట్టడమే... ఇక కొంతమంది తెలంగాణ మేధావులు యువతి యువకులు సోషల్ మీడియాలో అసభ్య పదజాలం వాడుతూ వాళ్ళ దగ్గర ఎందుకు తీసుకోవాలి? అంటూ కొన్ని సూక్తులు వల్లిస్తున్నారు? అలాంటివారు తెలంగాణ ఉద్యమం గురించి తెలంగాణ ఆత్మ గౌరవం అంటే ఏందో చదివి తెలుసుకోవాలి? ఇక్కడి ప్రజలు ప్రేమిస్తే ప్రాణం ఇస్తారు పెత్తనం చెలా ఇస్తాం తొక్కుతాం అంటే బొంద తీసి పాదర వేస్తారు అన్న సంగతి పాపం ఈనాటి కుర్ర కారుకు తెలియదేమో?

> ప్రతి వ్యాపారంలో చూసుకుంటే రాణిగంజ్ లో చైన్లు, హార్డ్వేర్ షాపులకు సంబంధించి గుజరాతీలు, బట్టలకు సంబంధించి మార్వాడీలు సిందిజాతి జనరల్ బజార్లో మార్వాడీల పెత్తనం ఇలా ఎక్కడ చూసినా తెలంగాణలో ఉత్తరాది అధికారం ఇక్కడ బాగా వేయాలని సెంట్రల్ బిజెపి ప్రభుత్వం మార్వాడీలను ఉసిగొలిపి ఇక్కడ రాజకీయాల్లో కీలు గుర్రాల మార్వాడీలను ఏర్పాటు చేసింది అంటే తెలంగాణ ప్రజలు సోహి తెచ్చుకొని ఆలోచించాలి.. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా ఇంకా బానిసలుగా బతుకుతాము అంటే ప్రజల జీవితాన్ని ఎవడు మార్చలేరు... బానిసలుగా బతకాలంటే అది మీ ఇష్టం సోమరితనులుగా ఉండండి..

ఎందుకంటే 1300 మంది బలిదానాలు ఫలితంగానే రాష్ట్రం సొంత రాష్ట్రంగా ఆవిర్భవించిందని ఈ తరానికి ఎవరు చెప్పాలి? ఇక్కడి ప్రజలు తెలంగాణ నైజామును నీ గోరి గడతం కొడుకో, అంటూ బండి వెనక బండి గట్టి అన్న పాటలను ఈ యువతకి ఎవ్వడు నేర్పాలి...
తెలుగు భాష రాని వాడు, తెలంగాణ పండగలను చేసుకొని వాడు, తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను పాటించని వాడు తెలంగాణ సంపదను దోచుకోవచ్చా!?

**భూ గరిష్ట పరిమితి చట్టం అనే ఒక వ్యవస్థ ఉంది దీని ప్రకారంగా ప్రాంతీయతరులు ఇక్కడ భూమి కొనుగోలు చేయడానికి వీలులేదు అన్న కనీస అవగాహన సగం సగం చదువుకొని అడ్డ గాడిదల్లా తిరుగుతున్న యువతకు ఎవడు నేర్పాలి... ఒకటా రెండా మూడా ఎన్ని బిజినెస్ లు మార్బల్ షాపులు కూడా వదలని వైనం.. మైనింగ్లో వాళ్ళదే పెత్తనం. బట్టల దుకాణం నగల దుకాణం హార్డ్వేర్ ఇలా ఏ వ్యాపారాన్ని చూసిన వారి పెత్తనమే... తెలంగాణలోని ప్రజలు మనవాళ్లే అనుకొని వారికి వ్యాపారంలో సహాయ సహకారాలు అందిస్తుంటే ధన బదంతో మదమెక్కి మనపైనే తొక్కుతామంటే తెలంగాణ సమాజం ఎలా ఓర్చుకుంటుంది... మార్వాడి అందించే నోట్ల కట్టలకు ఆశపడ్డ రాజకీయ పార్టీలు ఏం మాట్లాడకపోవచ్చు.. కానీ అదే మార్వాడి ఓట్లు ఇవ్వాలా మనకు ఏ ఎమ్మెల్యే కావాలో ఏ ఎంపీ కావాలో నిర్ణయించే అంతగా తన బలాన్ని ఏర్పరచుకున్నారంటే తెలంగాణ సమాజం నిద్ర మేల్కోవాలి..? తెలంగాణలో ఉత్తరాది వారసత్వాన్ని తన కల్చర్ ని ఇక్కడి తెలంగాణ ప్రజలపై రుద్దాలని బేగం బజార్లో గజానికి 15 లక్షలైనా సరే తెగించి డబ్బులు పెట్టి కొనుక్కున్న మార్వాడి గుజరాతి వ్యాపారస్తులకు ఇక్కడ ఆస్తులను కొనుక్కునే హక్కు రాజ్యాంగం కల్పించిన పరిమితికి మించి ఆస్తులు ఎందుకు వారికే వస్తున్నాయి.... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జీఎస్టీ వాళ్లు వాళ్ళ బిల్లుల్లో ప్రజలకు ఇవ్వరు నకిలీ బిల్లులు ఇస్తుంటారు. ప్రతి వస్తువులను నకిలీ వస్తువును అందిస్తూ.. దో నెంబర్ దందను కొనసాగిస్తుంటారు. ఇది గలీజ్ బిజినెస్ కాదా...**

ఇక మన పండుగలు మన పర్వదినాలు పూర్తిగా మరచిపోయిన తెలంగాణ సమాజం పండగపూట ఉపవాసం ఉండాల్సి వచ్చిన పరిస్థితి ఏర్పడుతుంది. పూర్వం తెలంగాణ పల్లెల్లో పండుగ వచ్చింది అంటే కచ్చితంగా మటన్, చికెన్ తినేవాళ్లు. కానీ గుజరాతి కల్చర్ను అలవాటు చేసుకున్న తెలంగాణ ప్రజలు తెలియకుండానే వారి కల్చర్ను మన నర నరాల్లో ఎక్కించుకొని పండగ పూట ఉపాసం ఉండి పండగ తరువాత చికెన్, మటన్ తింటున్న వైనం తెలంగాణ సమాజం కండ్లు తెరవాలి.. ప్రతి వ్యాపారంలో చూసుకుంటే రాణిగంజ్ లో చైన్లు, హార్డ్వేర్ షాపులకు సంబంధించి గుజరాతీలు, బట్టలకు సంబంధించి మార్వాడీలు సిందిజాతి జనరల్ బజార్లో మార్వాడీల పెత్తనం ఇలా ఎక్కడ చూసినా తెలంగాణలో ఉత్తరాది అధికారం ఇక్కడ బాగా వేయాలని సెంట్రల్ బిజెపి ప్రభుత్వం మార్వాడీలను ఉసిగొలిపి ఇక్కడ రాజకీయాల్లో కీలు గుర్రాల మార్వాడీలను ఏర్పాటు చేసింది అంటే తెలంగాణ ప్రజలు సోహి తెచ్చుకొని ఆలోచించాలి..
తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా ఇంకా బానిసలుగా బతుకుతాము అంటే ప్రజల జీవితాన్ని ఎవడు మార్చలేరు... బానిసలుగా బతకాలంటే అది మీ ఇష్టం సోమరితనులుగా ఉండండి.. ప్రశ్నిస్తూ పోరాటమే స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడిస్తే మనమే రాజులుగా బతుకు అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ (ఫాదర్ ఆఫ్ ద కాన్స్టిట్యూషన్) ఇచ్చిన అధికారులను అడ్డం పెట్టుకున్న ఈ మార్వాడి వ్యవస్థ అంబేద్కర్ ని వాళ్ళ షాపూర్ లో వాళ్ళ బిజినెస్లో దేవుడిగా మొక్కుతున్నారా? మన తెలంగాణ రాష్ట్రంలో ఏ ఉద్యమానికైనా సంఘీభావం తెలిపారా? ఉల్లిగడ్డ ధర పెరిగినప్పుడు టమాటా ధర పెరిగినప్పుడు ఏ మార్వాడి ఏ గుజరాతి ఏ వ్యాపారస్తుడు మనకు సంఘీభావం తెలిపాడు? మతం మత్తులో తెలంగాణ యువతను ముంచుతూ అనేక పేర్లతో వాళ్ల పండుగలను మనపై రుద్దుతూ మన బోనాలు మన బతుకమ్మల ఉనికిని దెబ్బతీసే విధంగా మారుతుంది.
ఇది కూడా సహిస్తే తెలంగాణ సమాజం పూర్తిగా గుజరాతి మార్వాడి ఉత్తరాది చేతిలో మళ్లీ బానిస బతుకు బ్రతికేలా మారక తప్పదు.... అందరికీ రాజ్యాంగం సమానంగా వర్తిస్తుంది కానీ ఏ ప్రాంతం వాడు ఆ ప్రాంతం వారి హక్కులను కాల రాస్తే అదే రాజ్యాంగం చట్టం శిక్షిస్తుంది అనే విషయాన్ని కూడా ప్రతి తెలంగాణ యువత చదవాలి తెలుసుకోవాలి అప్పుడు ప్రశ్నించాలి. అంతేకానీ నోరు ఉంది కదా అని సోషల్ మీడియాలో అసభ్య పదజాలం వాడితే సైబర్ నేరాల కింద శిక్షార్హులుగా మారక తప్పదు తస్మాత్ జాగ్రత్త...

# ఇండో-నేపాల్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో సహస్ర స్వర్ణ పతకం

జయభేరి, దేవరకొండ :



సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించిన ఇండో-నేపాల్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన సహస్ర స్వర్ణ పతకాన్ని సాధించి క్రీడా ప్రపంచంలో వెలుగులు నింపింది.

ఫ్రీ గురుకుల్ ఫౌండేషన్ శిక్షణతో అద్భుత ఫలితాలు సహస్ర ఫ్రీ గురుకుల్ ఫౌండేషన్ ద్వారా ఆన్‌లైన్‌లో కరాటే నేర్చుకుంటూ, పట్టుదలతో కృషి చేసి ఈ గొప్ప విజయాన్ని సాధించడం విశేషం. ఫౌండేషన్ అధ్యక్షులు రాజా రమేష్, రాంభూపాల్, ప్రిన్సిపాల్ సుకన్య గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, మా ఫౌండేషన్ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపడం మాకు గర్వకారణం. సహస్ర సాధించిన స్వర్ణ పతకం మా శిక్షణా ప్రమాణాలు, మా బోధనలోని నిబద్ధతకు ప్రతీక" అని తెలిపారు.

**మాస్టర్ చైతన్య శిక్షణకు ప్రశంసలు**

ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన కరాటే మాస్టర్ చైతన్య గారి శిక్షణ పట్ల ఫౌండేషన్ వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మా గురుకుల్ ఫౌండేషన్ ద్వారా ప్రపంచ దేశాలలో ఆన్‌లైన్‌లో కరాటే వందకు పైగా కళలను అందిస్తూ, పిల్లల ప్రతిభను వెలికితీసేందుకు మేము కృషి చేస్తున్నాము. సహస్ర సాధించిన విజయం మరెన్నో విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుంది.

**టోర్నమెంట్ నిర్వాహకుల సత్కారం**

టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ గ్రాండ్ మాస్టర్ R.K. కృష్ణ సహస్రను స్వర్ణ పతకంతో సత్కరిస్తూ, ఇంత చిన్న వయసులో ఇలాంటి అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించడం గొప్ప విషయం. సహస్ర భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించి దేశానికి కీర్తి తీసుకురావాలని ఆశిస్తున్నాము అని అభినందించారు.

**తల్లిదండ్రుల ఆనందం**

విజేత సహస్ర తండ్రి శేఖర్ గారు తన కుమార్తె విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, మా కుమార్తె ఆన్‌లైన్ ద్వారా శిక్షణ పొంది అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించడం మా కుటుంబానికి గర్వకారణం. భవిష్యత్తులో కూడా కరాటేలో ఆమె మరింత ముందుకు సాగేందుకు ఎల్లప్పుడూ మేము అండగా ఉంటాము అని తెలిపారు.

**ప్రపంచవ్యాప్త దిశగా ఫౌండేషన్ లక్ష్యం**

ఫ్రీ గురుకుల్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. మా లక్ష్యం కేవలం దేశీయ స్థాయిలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా పిల్లలకు ఆన్‌లైన్ ద్వారా విద్య, కళలు, క్రీడా శిక్షణ అందించడం. ఇప్పటికే వందకు పైగా విభిన్న కళలను అందిస్తున్న మా ఫౌండేషన్, సహస్ర సాధించిన విజయాన్ని మరిన్ని పిల్లలలో ప్రతిభావికాసానికి ప్రేరణగా ఉపయోగించుకుంటుంది అని తెలిపారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

జయభేరి, మూసాపేట్ :

మూసాపేట్ జనతా నగర్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ గారు పాల్గొని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 350 ఏళ్ళ క్రితమే కుల,మత, జాతి భేదాలు లేని సమాజ స్థాపన కోసం కృషి చేసిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, మొగలుల ఆధిపత్యానికి అడ్డు కట్ట వేసి బహుజన సామ్రాజ్యాన్ని నిర్మించిన ఘనుడు సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, కర్క పెంటయ్య, ఆర్గనైజర్ శేఖర్ గౌడ్, సుభాష్‌గౌడ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు రాకపోకల ఇబ్బందులు

- గిరిజన గ్రామాలపై చిన్న చూప ఈ ప్రభుత్వాలకు
- ప్రభుత్వాల నిర్లక్ష్యం వలనే ప్రజలకు రాకపోకల ఇబ్బందులు
- బీఎస్పీ అధికారంలోకి రావడం ద్వారానే భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుంది
- భారీ వర్షాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

జయభేరి, వెంకటాపురం, ఆగస్టు 18 :




వెంకటాపురం ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగానే ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని డిఎస్పి భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కొండ చరణ్ అన్నారు. సోమవారం మండలంలో పలు గ్రామాల్లో బహుజన్ సమాజ్ పార్టీ నేతలతో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారీ వర్షాల కారణంగా అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకొని రాకపోకలు నిలిచిపోయాయని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో కొన్ని గ్రామాలు రాకపోకలు బంద్ అయితే ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా అనేక గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయని అన్నారు. వెంకటాపురం మండలం కేంద్రానికి దగ్గరలోని కంకలవాగు వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జిని ప్రభుత్వం పూర్తిగా నిర్మించకుండా విస్మరించడంతో కర్రవాణిగుప్ప, మల్లాపురం, రాచపల్లి, మోట్లగూడెం నాలుగు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని అన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ప్రజలు బలవుతున్నారని విమర్శించారు. కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. బీఎస్పీ అధికారంలోకి రావడం ద్వారానే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని వెంకటాపురం మండల ప్రజలు బిఎస్పీని ఆదరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సామల ప్రవీణ్, నియోజకవర్గ కార్యదర్శి, వెంకటాపురం మండల ఇన్చార్జి గుండెల మధు, వెంకటాపురం మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్, కార్యదర్శి గుర్రాల విజయ్ కుమార్, కోశాధికారి చెన్నం మోహన్, బహుజన్ వాలంటీర్ ఫోర్స్ కన్వీనర్ ములకల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ జిల్లాల వాళ్లు జాగ్రత్త..

### 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు

జయభేరి, వెంకటాపురం, ఆగస్టు 18 :



వాయువ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడిందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ అల్పపీడనం రానున్న 24 గంటల్లో మరింత బలపడి వాయుగుండంగా ఏర్పడే అవకాశం ఉంది. ఈ వాయుగుండం దక్షిణ ఒడిస్సా, ఉత్తరాంధ్ర తీరాల సమీపంలో ఆగస్టు 20 మధ్యాహ్నానికి తీరాన్ని దాటే అవకాశం ఉంది. ఈ ఎఫెక్ట్ తెలంగాణ పై ఉండకపోవచ్చు. కానీ ప్రస్తుతం వాయువ్య బంగాళాకాతంలో కొనసాగుతున్న అల్పపీడనం, రుతుపవన ద్రోణి, ఉపరితల ఆవర్తనం కారణంగా వచ్చే మూడు రోజులు తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఆగస్టు 18న భారీ, అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. ఆగస్టు 20న వర్షాల తీవ్రత మరింత పెరిగి అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆగస్టు 18న 5 జిల్లాలకు అతి భారీ, 12 జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది వాతావరణ శాఖ. కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల కామారెడ్డి, సంగారెడ్డి ,మెదక్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు పడతాయని ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆగస్టు 18న అదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం ,ఖమ్మం ,సూర్యాపేట జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆగస్టు 19న ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. ఆగస్టు 19న జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం జిల్లాలో అతి భారీ వర్ష సూచన చేసింది.

## అమరావతిలో పర్యటించండి




జయభేరి, విజయవాడ, ఆగస్టు 18,:

వైసీపీ అధినేత జగన్ కు టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సవాల్ విసిరారు. దమ్ముంటే అమరావతిలో పర్యటించాలని, ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని స్వయంగా చూడాలని అన్నారు. సోమవారం నాడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దేవినేని మాట్లాడారు.కుంభకోణాలు, అక్రమాలకు పాల్పడిన వారి కోసం జైలు యాత్రలు చేయడం మానుకుని, రాజధాని పర్యటనకు రావాలని జగన్‌ను ఉద్దేశించి దేవినేని వ్యాఖ్యానించారు. రాజధానిలోని సీడ్ యాక్సెస్ రోడ్డు, సచివాలయం, విట్, ఎస్ఆర్ఎం వంటి ప్రాంతాలకు జగన్ ఎక్కడికి రమ్మంటే అక్కడికి తాము వస్తామని చెప్పారు. అమరావతి ఎక్కడా మునిగిపోలేదని నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే జగన్, అమరావతిపై విష ప్రచారం చేస్తున్నారని దేవినేని ఉమ ఆరోపించారు. జగన్ మానసిక పరిస్థితి ఏంటో ప్రజలకు అర్థమవుతోందని, అమరావతి అభివృద్ధిని సహించలేకే వైసీపీ నేతలు ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## ఎమ్మెల్యే హౌస్ అరెస్ట్

జయభేరి, అదిలాబాద్, ఆగస్టు 18:

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ ఫారెస్ట్ కార్యాలయం ముట్టడి సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబుని ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు పోలీసులు. మరోపక్క జిల్లాలోనీ బీజేపీ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. కాగజ్ నగర్ లో పలువురిని అరెస్టు చేసి కేరమెరి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిర్పూర్ నియోజకవర్గంలోని పోడు భూములు సాగు చేసే రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రశ్నించే గొంతును ప్రజలకు మద్దతుగా నేడు కాగజ్ నగర్ అటవీ డివిజన్ కార్యాలయం ముట్టడికి ఎమ్మెల్యే హరీష్ బాబు పిలుపునివ్వడంతో నేడు సోమవారం ఉదయం 5 గంటలకు అరెస్ట్ చేసి కెరమెరి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇలా అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని బిజెపి నాయకులు అన్నారు. అరెస్టైన వారిలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యానారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షులు దోని శ్రీశైలం, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యక్రమ కోఆర్డినేటర్ గోలెం వెంకటేశం, బిజెపి సీనియర్ నాయకులు బిజెపి సీనియర్ నాయకులు సిందం శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి సమీర్ గుప్తా జిల్లా కౌన్సిల్ సభ్యులు వికాస్ గారామి పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ కుమార్ తదితరులు ఉన్నారు.కాగజ్‌నగర్ అటవిశాఖ కార్యాలయం ముట్టడికి బీజేపి పిలుపునివ్వడంతో పోలీసులు సోమవారం తెల్లవారుజాము నుంచే పోలీసులు బీజేపి నేతలను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబును హౌజ్ అరెస్ట్ చేశారు. కాగజ్‌నగర్ నియోజకవర్గంలోని పలు మండలాల నుండి ముట్టడికి వస్తున్న మహిళలు, యువకులు, గ్రామస్తులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఫారెస్ట్ అధికారులు చేసే దమనకాండకు ఎమ్మెల్సీ దండే విఠల్ వత్తాసు పలుకుతూ బీజేపి నేతలను అరెస్ట్ చేయించడం తీవ్రంగా ఖండించారు ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్‌బాబు.

ఎమ్మెల్సీ దండే విఠల్ ఒకసారి ఇటుకలపహాడ్ గ్రామానికి వెళ్లి చూడండి, ప్రజలు మీపై ఎంత ఆగ్రహంగా ఉన్నారో తెలుస్తుంది. వారికి నిలువ నీడ లేక, బతుకు దేరువు కష్టమై గ్రామాన్ని వదిలే పరిస్థితి నెలకొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పోడు పట్టాలు ఇస్తామని చెప్పలేదా?" అని ప్రశ్నించారు. అలాగే, "జీవో నెం.49 తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. దీనిపై కాంగ్రెస్ నేతలు ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారు. రాష్ట్ర బీజేపి అధ్యక్షుడు రాంచందర్ కి ఇక్కడి పరిస్థితులు వివరించామని వారి అనుమతితో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఇటుకలపహాడ్ సమస్యలను పరిష్కరించామని చెబుతున్న అధికారులపై మండిపడుతూ – "అక్కడ మూడు వందల కుటుంబాలు జీవనోపాధి కోల్పోయాయి. ఊరు వదిలి వెళ్లే పరిస్థితి ఏర్పడింది. అటవిశాఖ అధికారులు అత్యుత్సాహంగా ప్రదర్శిస్తున్నారు.



## ఆర్థిక సహాయం చేసిన ఏజెడ్ ఫౌండేషన్ ఛైర్మెన్

జయభేరి, ములుగు, ఆగస్టు 18 :

మండల కేంద్రమైన ములుగులో గ్రామపంచాయతీ కార్మికుడిగా పనిచేసిన కొమ్ము యాదగిరి మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించిన AZ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ జుబేర్ పాషా 10వేలు ఆర్థిక సహాయం అందించి, వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వారితో పాటు మహదేవుని శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్, బిక్షపతి, నవీన్, సంజీవులు, రమేష్, నవీన్ ఉన్నారు.

## పేదవాడి స్ఫూర్తి,పౌరుషాల కీర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

- గుండుకాడి వెంకటేష్ గౌడ్



జయభేరి, వర్గల్, ఆగస్ట్ 18 :

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా వర్గల్ మండలం వేలూరు గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన గ్రామ గౌడ్ సంఘం నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలిరాజు,బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు,దొరల అరాచకాలను,మొగలాయి దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా బోనాల జాతర



జయభేరి, గజ్వేల్, ఆగస్ట్ 18 :

ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎట్టిగడ్డ కిస్టాపూర్ గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద బోనాల పండుగను గ్రామస్తులు సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వివిధ కుల సంఘాలు బోనాలను డప్పువాయిద్యాల మధ్య ఊరేగించారు. అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ గాడ్డిపల్లి భాస్కర్, మనోహర్ యాదవ్, చెప్పాలా వెంకట్ రెడ్డి, దామరచ దయాకర్ రెడ్డి, పవన్, మాజీ ఎంపీటీసీ లక్ష్మీనారాయణ తదితరులు బీజేపీ పాల్గొన్నారు.

## పెన్షనర్స్ భవన నిర్మాణనిధికి విరాళం




జయభేరి, దేవరకొండ :

దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సేవాసదనం భవన నిర్మాణ నిధికి మారం వెంకటరెడ్డి రిటైర్డ్ పంచాయత్ సెక్రటరీ తనవంతు సహకారముగా రూ. 10,116 విరాళం కోశాధికారి పంగునూరు లింగయ్య కి అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సంఘ బాద్యులు అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ,కార్యదర్శి అంకం చంద్రమౌళి, కోశాధికారి పంగునూరు లింగయ్య, సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్ మరియు కార్యవర్గం కృషి వెలకట్టలేనిది,వారి అంకుటిత దీక్ష వల్లనే ఈ పెన్షనర్స్ భవనం దిన, దిన ప్రవర్ధమానంగా తయారు అవుతుంది, వీరి సేవలను వెలకట్టలేనివి అన్నారు. నాకు ఆర్థిక సహకారం చేయు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గం సభ్యులు లోకేష్, అలంపల్లి శ్రీనివాస్, బొల్లెద్దు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి స్వర్ణ రథం పూజలో పాల్గొన్న బండారు దత్తాత్రేయ



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో స్వర్ణ రథం పూజలో భాగంగా హోమాలు, శివపార్వతుల కళ్యాణం, అమ్మవారి రథం అయ్యప్ప స్వామి దేవాలయం నుండి ఊరేగింపుగా స్వర్ణ రథం ఊరేగించినారు. పూజ కార్యక్రమంలో బండారు దత్తాత్రేయ, బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షులు, గార్లపాటి జితేందర్, ఎమ్మెల్యే బాలునాయక్, ఉప్పల శ్రీనివాస్ గుప్తా, కల్వ సుజాత గుప్తా, ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆర్యవైశ్య సంఘం మహిళలు భక్తులు పాల్గొన్నారు.



## ఈదమ్మా తల్లి ఆలయ పునః ప్రతిష్ట

- వడ్డెర గూడెంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

**జయభేరి, డిండి :**

డిండి మండలంలోని వడ్డెర గూడెం గ్రామంలో ఆ గ్రామ వడ్డెరల ఆరాధ్య దైవం ఈదమ్మా తల్లి ఆలయ పునః ప్రతిష్ట సందర్భంగా సోమవారం వడ్డెర గూడెం లో అమ్మ వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు గ్రామహోమం నిర్వహించి అమ్మవారిని బయటకు తీశారు.నూతన ఆలయ నిర్మాణం చేసేందుకు గ్రామ ప్రజలందరూ ఐక్యంగా ఉండి ఆలయ నిర్మాణానికి ముకుమ్మడిగా ఆలయ పనులు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు,మాజీ ఎంపిటీసీ ఓర్సు అంజయ్య,శీను,వెంకటయ్య, వెంకటేశ్, రమేష్, సంజీవ, లక్ష్మీనారాయణ,వెంకటయ్య, చిన్న వెంకటయ్య,పెంటయ్య, సహదేవ, మల్లయ్య,మల్లేష్, రామస్వామి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆట స్థలానికి ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని MKR ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆట స్థలానికి ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ప్రజా ప్రతినిధులు మరియు అధికారులతో కలిసి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సకాలంలో ప్రహరీ గోడ నిర్మాణం పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి, వైస్ ప్రిన్సిపాల్ జి.కోటయ్య తదితర కళాశాల సిబ్బంది ,ప్రజా ప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏఎస్పీ



**జయభేరి, వెంకటాపురం, ఆగస్టు 18 :**

వెంకటాపురం పోలీస్ స్టేషన్ ను ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ పనితీరుపై ఆరా తీశారు. పలు రికార్డులను పరిశీలించారు.అలాగే సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. మావోయిస్టుల కదలికలపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిఐ ముత్యం రమేష్,ఎస్సై కొప్పుల తిరుపతిరావు, ప్రొబేషనరీ ఎస్ఐ తిరుపతి రెడ్డి,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ




**జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 18 :**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జనహిత సేవా ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో యునైటెడ్ రూట్స్ సంస్థ ఉద్యోగులు నిషిత, మీనా లు విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీశైలం, కళాసికం బానులత లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవ ట్రస్ట్ ప్రముఖులు నరసింహమూర్తి, కళాసికం సరిత, ప్రసన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల చిరకాల వాంఛ నెరవేరుతోంది

- భద్రాద్రి రాముని సాక్షిగా చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం...
- లక్ష మందితో జరగనున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవం..
- బెండలంపాడు గ్రామంలోసీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 27 ఇళ్ల గృహప్రవేశం..
- పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పేదలకు ఇల్లు అందజేస్తున్న ప్రభుత్వం
- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో మంత్రి పొంగులేటి

**జయభేరి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు హాజరుకానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు మరియు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టరాగమయి తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇల్లు అన్న కల కలగానే మిగిలిపోయింది అని అన్నారు. అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ పథకాన్ని పునఃప్రారంభించి, మొదటి విడతగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్ల మంజూరుతో పేదవాడి చిరకాల వాంఛను ఈ పేదోడి ప్రభుత్వం అయినా ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఈ శ్రావణ మాసం, 21వ తేదీన శుభ ముహూర్తంలో ముఖ్యమంత్రి స్వయంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు అని తెలిపారు. ఈ గ్రామంలో మొత్తం 312 ఇండ్లు మంజూరయ్యగా, వాటిలో 72 ఇండ్లు పూర్తి అయ్యాయి. అందులో 27 ఇండ్లకు ముఖ్యమంత్రి చేతుల మీదగా గృహప్రవేశం జరగనుంది. గతంలో ఏ పేదవాడికీ అందని ఇళ్లను ఇప్పుడు ఈ ప్రభుత్వం పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి అర్హునికి అందజేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 22,500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇళ్లలో, సుమారు 2.5 లక్షల ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. మిగిలిన ఇళ్లు కూడా ఇందిరమ్మ కమిటీల ద్వారా పారదర్శకంగా అర్హులైనవారికి ఎంపిక చేసి మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.

భద్రాద్రి రాముని సన్నిధిలో గతంలో ఈ పథకాన్ని ప్రారంభించాం. ఈరోజు అదే భద్రాద్రి నేలపై ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరగడం ఒక చారిత్రక ఘట్టం అని తెలిపారు. జిల్లాలో జరిగే ఈ మహోత్సవానికి సుమారు ఒక లక్ష మంది ప్రజలు పాల్గొంటారని అంచనా. కాబట్టి, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని గొప్ప విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అన్నారు. 20వ తేదీ మధ్యాహ్నం నుంచే ఇక్కడ ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తాను అని మంత్రి తెలిపారు. అధికారులు చిన్నచిన్న తప్పిదాలు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పేదవాడి కలలను నిజం చేసే ఈ గృహప్రవేశోత్సవాన్ని ఘనవిజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 18 :**



తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీడీవో లెంకల గీతారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో మండల చౌరస్తా లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గౌడన్న లు అయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా కొక్కొండ లింగయ్య గౌడ్ మాట్లాడుతూ రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేనిదన్నారు. పేద, బడుగు బలహీనవర్గాలపై జరిగిన అన్యాయాల పైన పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోటను జయించిన సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది, గౌడ సంఘం సభ్యులు కొండం నాగరాజు గౌడ్,కే. నర్సింహులు గౌడ్, పి నర్సింహులు, రాజు, పోచయ్య , భాను, కైలాసం,కర్రే ఉపేందర్ ,నారా నాగరాజు, నారా బిక్షపతి , పెద్దోళ్ల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# భూమి కబ్జా చేసిన అక్రమ లేఅవుట్ దారులతో కుమ్ముక్కైన అధికారులు

- మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు వినతి

**జయభేరి, మేడ్చల్ :**



తమ తాతల కాలం నుంచి వారసత్వంగా వచ్చిన మా సొంత భూమిని కబ్జా చేసి అక్రమంగా లేఅవుట్ చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని మేడ్చల్ మండలం ఖాజా గూడ గ్రామానికి చెందిన రైతు గుర్రాల రాజు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు మొర పెట్టుకున్నాడు. ఈ మేరకు ఆయన సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కలిసి పూర్తి ఆధారాలతో వినతి పత్రం సమర్పించారు. ఖాజా గూడ గ్రామ శివారులోని 12 నుంచి 17 వరకు సర్వే నంబర్ లలో అలాగే 20, 25, 33, 34 సర్వే నంబర్ లలో తమ తాత గుర్రాల బాలయ్య కాలం నుంచి వారసత్వంగా వస్తున్న భూమిలో తాము వ్యవసాయం చేసుకుంటు న్నామని తెలిపారు. అయితే ఇదే సర్వే నంబర్ లలో సుమారు 11 ఎకరాల భూమిని కొనుగోలు చేసిన శ్రీనివాస్ రెడ్డి,మరికొందరు పక్కనే ఉన్న 1 ఎకరం 30 గుంటల తమ సొంత భూమిని కూడా కబ్జా చేసి అక్రమంగా లేఅవుట్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 12 నుంచి 22 వరకు ఉన్న భూమి చెరువు భఫర్ జోన్ లో ఉందని ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అక్రమ లేఅవుట్ దారులతో కుమ్ముక్కైన రెవెన్యూ, ఇరిగేషన్, హెచ్ ఎండిఏ అధికారులతో పాటు గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి

**జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 18 :**



భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గోరిగే సోములు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మూడవ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాశానంటే అద్దాల మేడలు నిర్మాణం కోసం కార్మికుల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని, కనీస ఆరోగ్య భద్రత లేకుండా పోయిందని అన్నారు. సంక్షేమ బోర్డుల్లో ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న ఫైండ్లు పూర్తి కావడం లేదని, లేబర్ కార్యాలయ చుట్టూ తిరిగి చెప్పులు అడుగుతున్నాయని అన్నారు.

సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా తీసుకువచ్చి కార్మికుల పొట్ట కొట్టిందని అన్నారు. అనంతరం తుర్కపల్లి మండలం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కొలను శ్రీనివాస్, కార్యదర్శిగా తూటి వెంకటేష్, కోశాధికారిగా గడ్డమీది నరసింహ, ఉపాధ్యక్షులుగా కోట ప్రభాకర్, సహాయ కార్యదర్శిగా బర్ల కృష్ణ, కమిటీ సభ్యులుగా తలారి అశోక్, నేతావత్ మల్లేష్, సంతోష, సిల్వేరు లలితలను ఎన్నుకున్నారు.



# బనకచర్ల వాటర్ ఫైట్

**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 18:**


ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య మళ్లీ బనకచర్ల ప్రస్తావన వచ్చింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ ప్రస్తావన తీసుకొచ్చారు. తమ పాత వాదనలని వినిపించారు. బనకచర్లతో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదని చంద్రబాబు పునరుద్ఘాటించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సైతం స్పందించారు. నీటి వాటా హక్కులపై రాజీలేదని తేల్చి చెప్పారు. కొద్ది రోజుల కిందట బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని తెరపైకి తెచ్చారు ఏపీ సీఎం చంద్రబాబు. కృష్ణా, గోదావరి మిగులు జలాలను సముద్రంలోకి వృథా పోకుండా.. బనకచర్ల ప్రాజెక్టుకు తరలిస్తే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని.. తప్పకుండా ఈ ప్రాజెక్టును నిర్మిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు ప్రకటించారు. అది మొదలు రచ్చ రచ్చగా మారుతోంది. అయితే తెలంగాణలో ఇది రాజకీయ వివాదానికి దారితీసింది.ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ సీఎం రేవంత్ కు మంచి సంబంధాలే ఉన్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు ఈ ప్రాజెక్టు ప్రస్తావన తీసుకొచ్చేసరికి తెలంగాణలో రేవంత్ ప్రత్యర్థులు ఆరోపణలు చేయడం ప్రారంభించారు. రేవంత్ సహకారంతోనే చంద్రబాబు ఆ ప్రాజెక్టు ఆలోచన తెరపైకి తెచ్చారని ఆరోపించారు. రాజకీయంగా ఇబ్బందుల్లో ఉన్న బిఆర్ఎస్ ఈ అంశాన్ని తీసుకొని గొంతు ఎత్తడం ప్రారంభించింది. అయితే బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో అనేక రకాల అంశాలను తెరపైకి తెచ్చారు. తాము ఒప్పుకోమని కూడా చెప్పుకొచ్చారు. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్రం సైతం ఈ ప్రాజెక్టు విషయంలో నిస్సహాయత వ్యక్తం చేసింది. ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులను నిరాకరించింది. అయితే కేవలం తెలంగాణ నుంచి వచ్చిన అభ్యంతరాల నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకుంది. అప్పటినుంచి ఈ అంశం విషయంలో ఇరు రాష్ట్రాలు సైలెంట్ గా ఉన్నాయి.అయితే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రసంగాలు చేశారు. ఈ క్రమంలోనే బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని మరోసారి గుర్తు చేశారు. బనకచర్లతో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదని చంద్రబాబు స్పష్టం చేశారు. ఎవరు అభ్యంతరం చెప్పాల్సిన పనిలేదని.. సముద్రంలో వృధాగా పోయే నీటిని మాత్రమే వాడుకుంటామని తేల్చి చెప్పారు. ఎక్కువ రాష్ట్రాల వరద నీటితో నష్టాలను భరిస్తున్నామని.. అదే వరద నీటిని వాడుకుంటాం అంటే అభ్యంతరమేంటి అని చంద్రబాబు ప్రశ్నించారు. వరదను భరించాలి కానీ.. ఆ నీటిని వాడుకోవద్దా? అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. దీంతో చంద్రబాబు కామెంట్స్ వైరల్ అయ్యాయి.మరోవైపు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సైతం ఈ అంశంపై వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల విషయంలో ఏపీ వాదనపై కౌంటర్ ఇచ్చారు. నదుల్లో నీటి వాటా హక్కు పై రాజీలేదని తేల్చి చెప్పారు. తెలంగాణకు రావాల్సిన నీళ్ల వాటా దక్కించుకుంటాం అన్నారు. మన అవసరాలు తీరాక మాత్రమే మిగతా రాష్ట్రాలకు నీరు అందిస్తామని తేల్చి చెప్పారు. గత ప్రభుత్వం లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని విమర్శించారు. ఇప్పటికే బనకచర్లపై ఇరు రాష్ట్రాల మధ్య వివాదం పతాక స్థాయికి చేరుకున్న తరుణంలో.. ముఖ్యమంత్రులు తమ పంతాన్ని మరోసారి ప్రదర్శించడం విశేషం.



## చిరంజీవిని కలిసిన కార్మిక సంఘాలు..

గత రెండు వారాలుగా కార్మికుల సమ్మె కారణంగా సినిమా షూటింగులు బంద్ అయిన విషయం తెలిసిందే. తాజా పరిణామాలపై ప్రముఖ నటుడు చిరంజీవితో చిన్న నిర్మాతలు ఆదివారం భేటీ అయ్యారు. వారి సమస్యలన్నింటినీ విన్న చిరంజీవి.. సోమవారం ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. 24 క్రాఫ్ట్స్ నుంచి 72మంది సభ్యులు ఈ భేటీలో పాల్గొన్నారు. భేటీ అనంతరం ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ మాట్లాడుతూ '15రోజులుగా వేతనాలు పెంచాలంటూ మేం సమ్మె చేస్తున్నాం. ఈ రోజున మెగాస్టార్ చిరంజీవిగారు మమ్మల్ని పిలిచి ఈ విషయంపై మాట్లాడారు. మా సాధక బాధలన్నింటినీ ఆయన అడిగి తెలుసుకున్నారు. కొందరు నిర్మాతలు మా బాధలు వినకపోగా మాపైనే నిందలు వేస్తున్నారు. మాకు కుదరని నిబంధనలు మా ముందుంచుతూ మమ్మల్ని మానసిక వేదనకు గురిచేస్తున్నారు. మాతోపాటు నిర్మాతలు కూడా బావుండాలనే మేమంతా కోరుకుంటాం. వాళ్లు పెట్టిన వర్కింగ్ కండీషన్స్‌లో రెండు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయి. వాటి గురించి చిరంజీవిగారికి విన్నవించుకున్నాం. రెండో ఆదివారంతోపాటు ప్రభుత్వం ప్రకటించిన సెలవుల్లో పనికి మాత్రమే డబుల్ కాల్షీట్ ఇస్తామనడం, మిగతా ఆదివారాల్లో సింగిల్ కాల్షీట్ వర్తిస్తుందనడం దారుణం. ఈ విషయాన్నే చిరంజీవిగారి దృష్టికి తీసుకెళ్లాం. మాపై కొందరు నిర్మాతలు ఆకారణంగా నిందలు వేస్తున్నారు. వాటన్నింటినీ చిరంజీవిగారికి వివరించాం. మా బాధలన్నింటినీ విన్న చిరంజీవి సానుకూలంగా స్పందించారు. మాకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్మొహమాటంగా తన దగ్గరకు రావొచ్చని ఆయన భరోసా ఇచ్చారు. రేపు జనరల్ బాడీ మీటింగ్‌ను ఏర్పాటు చేశాం. ఫిల్మ్ ఛాంబర్ నుంచి కూడా మాకు పిలుపు వచ్చింది. రేపు ఫిల్మ్‌ఛాంబర్‌తో సమావేశం కానున్నాం. చర్చలకు ఛాంబర్ నుంచి పిలుపు వచ్చింది కనుక ప్రస్తుతానికి నిరసన కార్యక్రమం ఆపివేస్తున్నాం. మా వేతనాల విషయంలో సానుకూల ప్రకటన ఛాంబర్ నుంచి రేపు వస్తుందని ఆశిస్తున్నాం.' అని వల్లభనేని అనిల్ పేర్కొన్నారు. ఇదిలావుంటే.. మరోవైపు ఫిల్మ్‌ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్‌తో నిర్మాతలు అత్యవసర సమావేశం అయ్యారు. వర్కింగ్ కండీషన్లు, వేతనాల పెంపు విషయాలపై చర్చలు జరిగాయని సమాచారం. నిర్మాతలు, ఫిల్మ్ ఫెడరేషన్ సభ్యులతో మంగళవారం మరోసారి చిరంజీవి భేటీ కానున్నారని తెలిసింది. అలాగే.. ఫిల్మ్‌ఛాంబర్, కార్మిక సంఘాలు కూడా నేడు భేటీ కానున్నాయి. మంగళవారం జరిగే ఈ కీలక సమావేశాలతో.. సమ్మె సమస్య ఓ కొలిక్కి వస్తుందని ఇరు వర్గాలూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## రావు బహదూర్ రహస్యం



అగ్ర నటుడు మహేష్‌బాబు, నమ్రతా శిరోద్కర్ సమర్పకులుగా వ్యవహరిస్తున్న చిత్రం 'రావు బహదూర్'. సత్యదేవ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి వెంకటేష్ మహా దర్శకత్వం వహిస్తున్నారు. సోమవారం ఈ చిత్ర టీజర్‌ను ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ఆవిష్కరించారు. జమీందారి నేపథ్యంలో ఓ పాత కోటలో కథ ప్రారంభమవుతుంది. అక్కడ ఒంటరిగా జీవిస్తుంటాడు ఓ వ్యక్తి. అతనికి అనుమానం ఎక్కువ. నిజం, భ్రమ మధ్య నలిగిపోతుంటాడు. అతని గతంలో రహస్య ప్రేమకథ కూడా ఉంటుంది. మరో కోణంలో పోలీస్ ఇన్వెస్టిగేషన్ కూడా నడుస్తుంటుంది. ఇలాంటి అంశాలు ప్రధానంగా, సైకలాజికల్ డ్రామాగా చిత్రాన్ని తీర్చిదిద్దినట్లు టీజర్‌ను బట్టి అర్థమవుతున్నది. ఇందులో హీరో సత్యదేవ్ యవ్వనం నుంచి వృద్ధాప్యం వరకు వేర్వేరు లుక్స్‌లో కనిపించారు. సైకలాజికల్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో పాటు డార్క్ హ్యూమర్‌తో టీజర్ మెప్పించింది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది వేసవిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. వికాస్ ముప్పాల, దీపా థామస్, బాల పరాసర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: స్మరణ్ సాయి, నిర్మాతలు: చింతా గోపాలకృష్ణారెడ్డి, అనురాగ్ రెడ్డి, శరత్‌చంద్ర, రచన, ఎడిటింగ్, దర్శకత్వం: వెంకటేష్ మహా.

## ఇదేందయ్యా.. మీకు తెలుసా..?



ఎన్టీఆర్, ఉదయ్ కిరణ్, బాలకృష్ణ, నితిన్ ఇలా చాలా మంది స్టార్ హీరోలతో కలిసి నటించింది ఆ ముద్దుగుమ్మ. ఆమె ఎవరో కాదు సీనియర్ హీరోయిన్ సదా. 2003లో నితిన్ హీరోగా నటించిన జయం సినిమాతో తెలుగు చిత్ర రంగంలోకి అడుగుపెట్టింది. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఒకప్పుడు కుర్రాళ్ల కలల రాణిగా మారిపోయింది ఈ వయ్యారి భామ. ఆ తర్వాత విక్రమ్ చియాన్ నటించిన అపరిచితుడు సినిమాతో మరింత ఫేమస్ అయ్యింది. దీంతో ఈ ముద్దుగుమ్మకు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. సదా నటించిన చిత్రాలు ఆ తర్వాత నెమ్మదిగా డిజాస్టర్స్ అయ్యాయి. దీంతో ఈ బ్యూటీకి ఆఫర్స్ తగ్గిపోయాయి. ఆ తర్వాత కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉన్న ఈ అమ్మడు.. ఇప్పుడు వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ గా రాణిస్తుంది. అయితే సదా ముస్లిమ్ అని చాలా మందికి తెలియకపోవచ్చు. అవును సదా ముస్లిమ్. ఆమె అసలు పేరు సదాఫ్ మొహమ్మద్ సయీద్. మహారాష్ట్రలోని రత్నగిరిలో ముస్లిం కుటుంబంలో జన్మించింది సదా. ప్రస్తుతం బుల్లి తెర పై కనిపిస్తూ ఆకట్టుకుంటుంది.

## కొత్త అందాలతో కవ్విస్తున్నా..



టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను కవ్విస్తున్నాయి. ఈ క్రమంలోనే శివాని నాగరం అనే ముద్దుగుమ్మ వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఈ అమ్మడు కేవలం నటి మాత్రమే కాదు గాయని, కూచిపూడి నృత్యకారిణి కూడా.. ఈ ముద్దుగుమ్మ 2024లో విడుదలైన "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" చిత్రంతో హీరోయిన్‌గా తెలుగు సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టింది. అంబాజీపేట మ్యారేజి బ్యాండు చిత్రంలో ఆమె సుహాస్ సరసన లక్ష్మి పాత్రలో నటించి, తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. శివాని ఈ అవకాశాన్ని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వచ్చిన ఆడిషన్ మెసేజ్ ద్వారా పొందింది, మొదట హీరోయిన్ స్నేహితురాలి పాత్ర కోసం వెళ్లి, తర్వాత హీరోయిన్‌గా ఎంపికైంది. ఆమె ప్రస్తుతం "లిటిల్ హార్ట్స్" అనే సినిమాలో నటిస్తోంది. అంతేకాకుండా, శివాని గాయనిగా కూడా తన ప్రతిభను చూపించింది, "ఆరంభం" అనే సినిమాలో "అమాయకంగా" అనే పాటను ఆలపించింది, ఇది ప్రేక్షకుల నుండి మంచి ఆదరణ పొందింది. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ.. తన ఫొటోలతో అభిమానులను ఆకర్షిస్తోంది. ఆమె తన సహజమైన అందం, నటనా నైపుణ్యంతో యువతలో మంచి క్రేజ్ సొంతం చేసుకుంటుంది. శివాని హైదరాబాద్‌కు చెందిన తెలుగు అమ్మాయి. తెలుగు నటీమణులకు సినిమా రంగంలో మరిన్ని అవకాశాలు రావాలని కోరుకుంటుంది ఈ భామ. ఆమె కూచిపూడి నృత్యంలో శిక్షణ పొంది, పిల్లలకు సంగీతం నేర్పిస్తుంది. భవిష్యత్తులో కథలో కీలకమైన, ప్రతిభను చాటే పాత్రలను చేయాలని ఆమె ఆసక్తి చూపిస్తోంది. ప్రస్తుతం సుహాస్ సరసన హే భగవాన్ అనే సినిమాలో నటిస్తుంది. సోషల్ మీడియాలో ఈ చిన్నదాని ఫోటోలు ఆకట్టుకుంటున్నాయి.

## తగ్గేదే లే అంటోన్న తలైవా..

### బాక్సాఫీస్ వద్ద లోకేశ్ కనగరాజ్ కూలీ ఊచకోత



తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ టైటిల్ రోల్ పోషించిన ప్రాజెక్ట్ కూలీ. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహించాడు. ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన కూలీ తొలి రోజు నుంచి పాజిటివ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. గ్యాంగ్ స్టర్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వచ్చిన ఈ మూవీ ఫస్ట్ డే నుంచి ఇండస్ట్రీ సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా నిలుస్తోంది. ఏడు పదుల వయస్సు దాటినా రికార్డుల విషయంలో తగ్గేదేలే అంటూ కుర్ర హీరోలకు గట్టిపోటీనిస్తున్నాడు తలైవా. తొలి వీకెండ్ కూలీ బ్లాక్ బస్టర్ వసూళ్లతో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. నాలుగు రోజుల్లో వరల్డ్ వైడ్‌గా రికార్డు కలెక్షన్లతో దూసుకెళ్తోంది. కూలీ ఫస్ట్ వీకెండ్ రికార్డ్ వసూళ్లను సన్ పిక్చర్స్ అధికారికంగా షేర్ చేసింది. ఫస్ట్ వీకెండ్‌లో కూలీ కేవలం నాలుగు రోజుల్లోనే రూ.404 కోట్లకుపైగా వసూళ్లతో వరల్డ్ వైడ్ హయ్యెస్ట్ గ్రాస్ కలెక్షన్స్ రాబట్టిన తమిళ సినిమాగా నిలవడమే కాదు.. తమిళ సినీ చరిత్రలోనే హయ్యెస్ట్ గ్రాస్ కలెక్షన్ రాబట్టిన సినిమాగా అరుదైన ఫీట్ నమోదు చేసింది. ఈ చిత్రంలో సత్యరాజ్, మహేంద్రన్, ఉపేంద్ర, అక్కినేని నాగార్జున, మంజుమ్మెల్ బాయ్స్ ఫేం సౌబిన్ షాహిర్, శృతిహాసన్, అమీర్ ఖాన్ కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ తెరకెక్కించగా.. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889. RNI No: TGTEL/25/A0314.** email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com